



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, మార్చి 11, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఐదుగురు ఎమ్మెల్సీలు ఏకగ్రీవమే!

**మండలిలో ఖాళీ అయ్యే ఐదు ఎమ్మెల్యే కోటా సీట్లకు ఐదు నామినేషన్లే దాఖలు**

**బీఆర్ఎస్ రెండో అభ్యర్థిని నిలపకపోవడంతో తప్పిన ఎన్నికలు**

**13న అధికారికంగా ప్రకటించనున్న ఎన్నికల కమిషన్**



హైదరాబాద్: ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. షెడ్యూల్ ప్రకారం సోమవారం నామినేషన్ల గడువు ముగిసే సమయానికి ఐదు స్థానాలకు గాను ప్రధాన రాజకీయ పార్టీల నుంచి ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి. కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. సభలో ఉన్న

(మిగతా 2వ పేజీలో)



## కేసీఆర్‌ను కొట్టింది నేనే.. గద్దె దింపిందీ నేనే!

**పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిందీ నేనే**

**నాది ముఖ్యమంత్రి స్థాయి.. ఆయనది మాజీ సీఎం స్థాయి**

**విలేకరులతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**

**కేసీఆర్ చెల్లని రూపాయి.. ఆయన గురించి మాట్లాడటం వృథా**

**బీఆర్ఎస్‌కు తెలంగాణతో సంబంధం లేదు**

**రాష్ట్ర అభివృద్ధి కోసం 39 సార్లు కాదు. 99 సార్లు అయినా ఢిల్లీకి వెళ్తా**

హైదరాబాద్: 'కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేనే.. పీసీసీ అధ్యక్షుడిగా ఉండి ఎన్నికల్లో ఓడగొట్టిందీ నేనే. గద్దె దింపింది నేనే..ఆ కుర్చిలో కూర్చుందీ నేనే. సీఎంగా ఉండి పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీకి గుండు సున్నా ఇచ్చింది నేనే. ప్రస్తుతం నాది ముఖ్యమంత్రి స్థాయి. ఆయనది మాజీ ముఖ్యమంత్రి స్థాయి..' అని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. స్థాయి అంటే ఏంటని, ఎలా వస్తుందని ప్రశ్నించారు. 'ఉదయం నుంచి సాయంత్రం వరకు తాగితే స్థాయి వస్తుందా? డ్రగ్స్ పెట్టుకుని పార్టీలు చేసుకుంటే వస్తుందా?..' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులతో కలిసి సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబిచ్చారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యల గురించి విలేకరులు ప్రశ్నించగా రేవంత్ స్పందించారు.

### కేసీఆర్‌కు ఇప్పుడు అసెంబ్లీకి వచ్చే స్థాయి లేదు

'కేసీఆర్‌కు ఇప్పుడు అసెంబ్లీకి వచ్చే స్థాయి లేదు. ఆయనకు, కొడుకు కేటీఆర్‌కు బలుపు తప్ప ఏమీ లేవు. ఆ కుటుంబానికి ఎందుకంత బరితెగింపో అర్థం కావడం లేదు. అయినా కేసీఆర్ చెల్లని రూపాయి. ఆయన గురించి మాట్లాడడం వృథా. బీఆర్ఎస్ చేసిన అప్పులు, తప్పుల కారణంగానే రాష్ట్రం ఈ పరిస్థితుల్లో ఉంది. రాష్ట్ర అభివృద్ధి కోసం 39 సార్లు కాదు. 99 సార్లు అయినా ఢిల్లీకి వెళ్తా. అయినా బీఆర్ఎస్‌కు తెలంగాణతో సంబంధం లేదు. అందుకే వాళ్లు ఎన్నికల్లో

(మిగతా 2వ పేజీలో)



## ప్రణయ్ హంతకుడికి ఉరి

**పరువు హత్య కేసులో ఒకరికి మరణశిక్ష, ఆరుగురికి జీవిత ఖైదు**

**2018లో ప్రణయ్, అమృత వర్షిణి ప్రేమ వివాహం**

**కులాలు వేరుకావడంతో రగిలిపోయిన అమృత తండ్రి మారుతీరావు**

**కోటి సుపారీ ఇచ్చి ప్రణయ్ హత్య.. ఆధారాలతో కేసు నమోదు**

**2020లోనే ఆత్మహత్య చేసుకున్న మారుతీరావు..**

**ప్రణయ్‌ను నరికిన సుభాష్‌శర్మకు మరణశిక్ష..**

**హత్యకు ప్లాన్ చేసిన, తోడ్పడిన మరో ఆరుగురికి జీవిత ఖైదు**

**78 మంది సాక్షుల విచారణ, 523 పేజీలతో తీర్పు**

నల్లగొండ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దళిత యువకుడు పెరుమాళ్ల ప్రణయ్ పరువు హత్య కేసులో తుది తీర్పు వెలువడింది. ఐపీసీ సెక్షన్ 302, 129 (బీ), 109 ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ కింద నిందితులకు శిక్షలు ఖరా రు చేస్తూ.. నల్లగొండ రెండో అదనపు జిల్లా జడ్జి, ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి రోజా రమణి సోమవారం తీర్పు ఇచ్చారు. ప్రధాన నిందితుడు (ఏ1) తిరునగరు మారుతీరావు నాలుగేళ్ల కింద ఆత్మహత్య చేసుకోగా..

(మిగతా 2వ పేజీలో)



## ఉప రాష్ట్రపతి జగదీప్ దన్కర్ త్వరగా కోలుకోవాలి ::: ప్రధాని



## వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైతే.. ఏ దశలో ఉన్నా రద్దు చేస్తాం: మంత్రి పొంగులేటి

**అనర్హులకు ఇళ్లు మంజూరు చేస్తే రద్దు చేస్తామని స్పష్టీకరణ**

**దరఖాస్తుల నుండి అర్హులైన వారిని ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టాలని సూచన**

**ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్న మంత్రి**



## రియల్ బ్రోకర్లతో రేవంత్ స్కాం

**ఎఫ్ఎస్ఐపై పరిమితులు విధించి టీడీఆర్‌కు డిమాండ్ పెంచే కుట్ర**

**ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ జరపాలి**

**కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారన్న రాహుల్ వ్యాఖ్యలు రేవంత్‌ను ఉద్దేశించినవే**

**బీసీ రిజర్వేషన్లపై సీఎంకు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ఆమరణ దీక్ష చేయాలి**

**గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారు**

**మీడియాతో ఇష్టాగోష్టిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్: నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్ల అండతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ. వేల కోట్ల భారీ కుంభకోణానికి తెరలేపుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆరోపించారు. త్వరలో హైదరాబాద్‌లో

(మిగతా 2వ పేజీలో)

## ఈసీ తీరుపై... అన్నీ అనుమానాలే!

**లోక్‌సభలో విపక్షాల ఆందోళన.. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు**

**నకిలీ కార్డులు, అడ్డగోలు తొలగింపులు.. ఎన్నికల ప్రక్రియపైనే నీలినీడలు: రాహుల్**

**దేశవ్యాప్తంగా అనుమానాలున్నట్టు వెల్లడి.. సభలో పూర్తిస్థాయి చర్చకు డిమాండ్**

**తప్పిదాలను ఈసీయే ఒప్పుకుంది: ఖర్గే.. ఎన్నికల ప్రక్రియను ప్రహసనంగా మార్చారు**

**దుయ్యబట్టిన ఆప్, ఆర్జేడీ, ఎస్పీ, బీజేడీ.. ఈసీపై కఠిన చర్యలు తీసుకోవాలి: టీఎంసీ**



న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా అవకతవకలు, నకిలీ ఓటర్ కార్డులు, ఓటర్ల సంఖ్యలో అనూహ్య పెరుగుదల, ఇష్టారాజ్యంగా ఓటర్ల తొలగింపు తదితర అంశాలను కాంగ్రెస్‌తో పాటు విపక్ష పార్టీలన్నీ సోమవారం లోక్‌సభలో లేవనెత్తాయి. వీటిపై సందేహాలు, నానాటికీ దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆరోపణలు మొత్తం ఎన్నికల ప్రక్రియ సమగ్రతనే ప్రశ్నార్థకంగా మార్చాయంటూ ఆందోళన వెలిబుచ్చాయి. పైగా వీటిపై కేంద్ర ఎన్నికల సంఘం అరకొర స్పందన మరిన్ని అనుమానాలకు తావిస్తోందన్నాయి. కనుక ఈ మొత్తం అంశంపై లోక్‌సభలో పూర్తిస్థాయి చర్చ జరగాల్సిందేనని డిమాండ్ చేశాయి. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ జీరో అవర్లో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఇది ప్రతిపక్షాలన్నీ ముక్త కంఠంతో చేస్తున్న డిమాండని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ ఓటర్ల జాబితాను కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేస్తుందా అని ప్రశ్నించారు.

"కేంద్రం తయారు చేయదన్నది నిజమే. కానీ ఇవన్నీ మొత్తం ఎన్నికల ప్రక్రియపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అందుకే ఈ అంశంపై సవివరమైన చర్చకు మేం డిమాండ్ చేస్తున్నాం" అని రాహుల్ బదులిచ్చారు. "ఓటర్ల జాబితాల విశ్వసనీయతను దేశవ్యాప్తంగా విపక్ష పార్టీలన్నీ ప్రశ్నిస్తున్నాయి. మహారాష్ట్రతో సహా ప్రతి రాష్ట్రంలోనూ ప్రతిపక్షాలు దీనిపై అనుమానాలు లేవనెత్తాయి" అని గుర్తు చేశారు. ఇది చాలా తీవ్రమైన అంశమంటూ సమాజ్‌వాదీ, ఆర్జేడీ, బిజూ జనతాదళ్, ఆప్ కూడా గొంతు కలిపాయి. దీన్ని పార్లమెంటు చర్చకు స్వీకరించాల్సిందేనని పట్టుబట్టాయి. తృణముల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితా అంశాన్ని జీరో అవర్‌లో లేవనెత్తారు. "ఓటర్ల ఫొటో గుర్తింపు కార్డు నంబర్లలో నకిలీల సమస్య దశాబ్దాలుగా ఉంది. కానీ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆందోళన అనంతరమే కేంద్ర ఎన్నికల సంఘం దీనిపై స్పందించింది. సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని ప్రకటించింది" అంటూ దృష్టికి తెచ్చారు. అంటే ఇంతకాలంగా తప్పిదాలు జరుగుతూ వస్తున్నట్టే కదా అని

(మిగతా 2వ పేజీలో)

# కేసీఆర్‌ను కొట్టింది నేనే.. గద్దె దింపిందీ నేనే!

పోటీ చేయడం లేదు. రాష్ట్రానికి ఏమీ జరగొద్దని ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారు. స్పైడర్ సినిమాలో విలన్ తరహాలో రాష్ట్రంలో ఎవరైనా చనిపోతే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు సంబరపడుతూ, తీన్మార్ డ్యాన్సులు చేస్తున్నారు.

**యూజ్‌లెస్ ఫెలో మాట్లాడే మాటలు పట్టించుకోవద్దు**

కేసీఆర్ పదేళ్లలో చేయలేని పనులు మేము 14 నెలల్లో చేశాం. కాళేశ్వరం, మేడిగడ్డలు లేకుండానే రికార్డు స్థాయిలో పంటలు పండించాం. అయినా రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పి రొయ్యల పులుసు తిన్నోళ్లు ఎవరు? యూజ్‌లెస్ ఫెలో, హౌలేగాడు మాట్లాడే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. బీజేపీకి హరీశ్‌రావు లొంగిపోయాడు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పని చేయాలని, కాంగ్రెస్‌ను ఓడించాలనే ఉద్దేశంతోనే డబ్బులు పంచి మరీ బీజేపీకి హరీశ్‌రావు ఓట్లు వేయించాడు..' అని రేవంత్ ఆరోపించారు.

**నిధులు ఏ రూపంలో వచ్చినా లెక్కబెడదాం**

'తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చిన నిధులపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధం కావాలి. 2014 జూన్ 2 నుంచి పన్నుల రూపంలో తెలంగాణ నుంచి కేంద్రానికి ఎన్ని నిధులు వెళ్లాయి? మళ్లీ కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎన్ని నిధులు తిరిగి వచ్చాయి? ఏ రూపంలో వచ్చినా సరే లెక్కపెడదాం. నేను, మా ఉప ముఖ్యమంత్రి భట్టి వస్తాం. కిషన్‌రెడ్డితో పాటు ఎవరినైనా రమ్మనండి. చర్చిద్దాం. తెలంగాణ నుంచి వెళ్లిన దానికంటే కేంద్రం నుంచి ఒక్క రూపాయి ఎక్కువ వచ్చినా అక్కడే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తా..' అని సీఎం సవాల్ చేశారు.

**ఎక్కువ సాగుతోనే నీటికి ఇబ్బందులు**

'గత పదేళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక మా నడ్డి విరుగుతోంది. అయినప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఎప్పుడైనా యాసంగిలో 35%-%40 లక్షల ఎకరాలు సాగవుతుంది. కానీ ఈసారి రాష్ట్రంలో ఏకంగా 55 లక్షల ఎకరాలు సాగయింది. అందుకే అక్కడక్కడా నీటికి ఇబ్బందులు వస్తున్నాయి. అయినా ఏ రిజర్వాయర్ నుంచి ఏ మేరకు ఎప్పుడు నీళ్లు ఇవ్వాలన్న దానిపై అధికారులు ఎప్పుడో షెడ్యూల్ సిద్ధం చేశారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకున్నాం. మహారాష్ట్ర నుంచి వచ్చే అనుమతులను బట్టి తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణం పనులు ఉంటాయి.

**రిజల్ట్స్ వేరు..రిజర్వేషన్లు వేరు**

కృష్ణమాదిగ బీజేపీ నేతలు మాట్లాడినట్టు మాట్లాడుతున్నారు. రిజల్ట్స్ వేరు, రిజర్వేషన్లు వేరు. గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో పేర్కొన్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ల మేరకు ఇప్పుడు ఫలితాలు ప్రకటిస్తున్నాం. పాత నిబంధనలను మేము మార్చలేం. కొత్తగా నోటిఫికేషన్లు ఇస్తే అందరికీ న్యాయం చేస్తాం..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడ?**

'రీజనల్ రింగు రోడ్డు ఇచ్చామంటూ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని మోదీ చెప్పిన మాటను నిలబెట్టుకోవాలి. నేను మెట్రో తెచ్చానని కిషన్‌రెడ్డి అంటున్నాడు. హైదరాబాద్‌లో జైపాల్‌రెడ్డి తెచ్చిన మెట్రో కనపడుతోంది కానీ కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి భట్టి నిర్వహించిన సమావేశానికి రమ్మంటే సమయం లేదని కిషన్‌రెడ్డి చెప్పారు. మరి కేంద్రమంత్రి ఖట్టర్ సికింద్రాబాద్‌లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల సమీక్షకు ఎందుకు వెళ్లలేదు? కేంద్రమంత్రి ఖట్టర్ కూడా కిషన్‌రెడ్డిని హడావుడిగా పిలిచాడా? కేసీఆర్ ఫీలవుతాడనే ఆ సమావేశానికి కిషన్‌రెడ్డి వెళ్లలేదు. కేసీఆర్ చెప్పిన చదువు మా దగ్గర చెపితే ఎలా?..' అని రేవంత్ అన్నారు.

# ప్రణయ్ హంతకుడికి ఉరి

ఏ2గా ఉన్న సుభాష్ కుమార్‌శర్మకు మరణశిక్ష విధించారు. ఏ3గా ఉన్న మహ్మద్ అజ్గర్‌అలీ, ఏ4 మహ్మద్ అబ్దుల్ బారీ, ఏ5 అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 సముద్రాల శివ, ఏ8 ఎంఏ నిజాంలకు జీవిత ఖైదు విధించారు. 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ హత్యకు గురవగా.. సుమారు ఆరున్నరేళ్ల విచారణ తర్వాత నిందితులకు శిక్ష పడింది.

**కూతురి ప్రేమ వివాహాన్ని తట్టుకోలేక..**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన వ్యాపారి, వైశ్య సామాజిక వర్గానికి చెందిన తిరునగరు మారుతీరావు, గిరిజ దంపతులకు అమృత వర్షిణి ఒక్కరే కూతురు. పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పెరుమాళ్ల బాలస్వామి, ప్రేమలత దంపతుల కుమారుడు పెరుమాళ్ల ప్రణయ్. ఇద్దరూ మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నప్పటి నుంచి ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో 2018 జనవరి 30న హైదరాబాద్‌లోని ఆర్య సమాజ్‌లో వివాహం చేసు కున్నారు. అక్కడి నుంచి నేరుగా నల్లగొండ ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. తన తండ్రి మారుతీరావు నుంచి రక్షణకల్పించాలని అమృత వర్షిణి పోలీసులను కోరారు. దీని తో పోలీసులు ప్రణయ్, అమృత ఇద్దరి తల్లి దండ్రులను మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. అనంతరం అమృత ప్రణయ్‌తో కలసి ముత్తిరెడ్డికుంటలోని ఇంటికి వెళ్లారు.తర్వాత ప్రణయ్ కుటుంబం ఆధ్వర్యంలో వారు వివాహ రిసెప్షన్ చేసుకున్నారు.

సుపారీ గ్యాంగ్‌తో హత్య..: కూతురు ప్రేమ వివాహం, పట్టణంలోనే రిసెప్షన్ చేసుకోవడాన్ని చూసి మారుతీరావు తట్టుకోలేకపోయారు. ప్రణయ్‌ను చంపాలని నిర్ణయించుకున్నారు. సుపారీ గ్యాంగ్‌కు రూ.కోటి ఇచ్చి ప్రణయ్ హత్యకు ప్లాన్ చేశారు. అప్పటికే అమృత, ప్రణయ్ వివాహమై 8 నెలలు గడిచింది. అమృత 5 నెలల గర్భిణి కూడా. 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ తల్లితో కలసి అమృతను మెడికల్ చెకప్ కోసం పట్టణంలోని జ్యోతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రి నుంచి బయటికి వస్తుండగా.. అప్పటికే అక్కడ మాటు వేసి ఉన్న బిహారీ సుపారీ కిల్లర్ సుభాష్ కుమార్ శర్మ కత్తితో ప్రణయ్‌పై దాడి చేశాడు. అజ్గర్ అలీ, నిజాం అతడికి సాయం చేశారు. ప్రణయ్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలాడు.

**1,200 పేజీలతో చార్జిషిట్..**

ప్రణయ్ పరువు హత్య అప్పట్లో జాతీయ స్థాయిలో కలకలం రేపింది. ఆ సమయంలో నల గొండ ఎస్పీగా ఉన్న ఏవీ రంగనాథ్ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆయన ఆదే శాల మేరకు.. ఆస్పత్రిలోని సీసీ పుటేజీ ఆధారంగా మిర్యాలగూడ పోలీ సులు కేసు దర్యాప్తు చే పట్టారు. 4 రోజుల్లోనే నిందితులను అరెస్టు చేశారు. 9 నెలల పాటు దర్యాప్తు చేసి, 78 మంది సాక్షులను ప్రశ్నించి 2019 జూన్ 19న 1,200 పేజీలతో చార్జిషిట్‌ను దాఖలు చేశారు. 8 మందిని నిందితులుగా చేర్చారు. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడైన మారుతీరావు 2020 మార్చి 8న హైదరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లోని గదిలో ఆత్మహత్య చేసుకున్నారు.

**సుదీర్ఘ విచారణ అనంతరం..**

ఈ కేసులో విచారణ సుదీర్ఘంగా జరిగింది. తాజాగా సోమవారం కోర్టు తుది తీర్పు వెల్లడించింది. ఏ2 సుభాబ్‌కుమార్ శర్మకు న్యాయమూర్తి ఐపీసీ సెక్షన్ 302, ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, సెక్షన్ 27 (3), ఆయుధ నిరోధక చట్టం కింద మరణశిక్ష విధించారు. హత్యలో పాలుపంచుకున్న ఏ3 అజ్గర్ అలీ, ఏ4 మహ్మద్ అబ్దుల్ బారీ, ఏ5 మహ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 మారుతీరావు తమ్ముడు తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 మారుతీరావు కారు డ్రైవర్ సముద్రాల శివ, ఏ8 ఆటోడ్రైవర్ ఎంఏ నిజాంలకు ఐపీసీ 302 రెడ్‌విత్ 120 (బీ), 109, ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద జీవిత ఖైదు విధించారు. ఇక రూ.10 వేల నుంచి రూ.15 వేలు జరిమానాలు చెల్లించాలని, లేదంటే 4 నెలలు జైలుశిక్ష అనుభవించాలని జడ్జి తీర్పులో వెల్లడించారు. కోర్టు వద్ద తీవ్ర ఉద్రిక్తత: ప్రణయ్ హత్య కేసులో సోమవారం తుది తీర్పు వెలువడు తుందని తెలిసిన ప్రజా సంఘాల నాయ కులు, ప్రజలు పెద్ద సంఖ్యలో కోర్టు వద్దకు వచ్చారు. దీనితో పోలీసులు భారీగా బందో బస్తు ఏర్పాటు చేశారు. న్యాయవాదులు, సిబ్బంది, నిందితుల కుటుంబ సభ్యులను మాత్రమే కోర్టు లోపలికి అనుమతించారు. న్యాయమూర్తి తీర్పు వెలువరించాక.. నింది తుల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు. తన తండ్రి ఎలాంటి నేరం చేయలేదని, అయినా శిక్ష పడిందంటూ.. తిరునగరు శ్రవణ్‌కుమార్ కూతురు శ్రుతి బోరున విలపించింది. కాగా.. కోర్టు తీర్పు పరువు హత్యలకు పాల్పడే వారికి చెంప పెట్టు వంటిదని ప్రణయ్ హత్య కేసును వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నర్సింహ పేర్కొన్నారు.

**అమృతకు బాసటగా కౌసల్య**

మిర్యాలగూడ అర్బన్: ప్రణయ్ హత్య ఘటన జాతీయ స్థాయిలో సంచలనం రేప దంతో.. ఇదే తరహాలో బాధితురాలిగా మారిన తమిళనాడు మహిళ కౌసల్య మిర్యాలగూడకు వచ్చి అమృతకు బాసట గా నిలిచారు. కౌసల్య గతంలో శంకర్ అనే యువకుడిని ప్రేమించి కులాంతర వివా హం చేసుకుంది. ఇది తట్టుకోలేని కౌసల్య తండ్రి.. శంకర్‌ను హత్య చేయించాడు. తన భర్త మృతికి కారణమైన వారిని శిక్షించాలంటూ పోరాటం చేసిన కౌసల్య నిందితులకు శిక్షపడేలా చేసింది. ప్రణయ్ ఘటన విషయం తెలిసి మిర్యాలగూడకు వచ్చింది. తనకు జరిగిన అన్యాయం, ఆ కేసులో నిందితులకు పడిన శిక్షలను అమృతకు వివరించి ధైర్యం చెప్పింది. తమిళ నాడులోని కేసుకు సంబంధించిన ఫైల్ కాపీని సైతం ఆమె ఇక్కడి పోలీసులకు అందజేసినట్టు సమాచారం.

కేరళ ఎంపీ డిమాండ్‌తో..: కేరళకు చెందిన దళిత సోషల్ ముక్తి మంచ్ జాతీయ నాయకుడు, ఎంపీ సోం ప్రసాద్ మిర్యాల గూడకు వచ్చి.. అమృతను పరామర్శించారు. దేశంలో పరువు హత్యలను నివారించడానికి ప్రణయ్ చట్టం తేవాలని ఆయన పార్లమెంట్ సమావేశాల్లో డిమాండ్ చేశారు. దానితో ఈ అంశంపై జాతీయ స్థాయిలో చర్చ జరిగింది.



# ఆర్థిక ఇబ్బందులకు కుటుంబం బలి!

## ఫ్యాన్‌కు ఉరి వేసుకుని దంపతుల బలవన్మరణం

## ఇద్దరు పిల్లలకు విషమిచ్చినట్లుగా అనుమానం

## హైదరాబాద్ హబ్సిగూడలో విషాద ఘటన

## మృతుల స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా మోకురాల

లాలాపేట (హైదరాబాద్): ఆర్థిక ఇబ్బందులకు నలుగురు సభ్యుల కుటుంబం బలైన విషాద సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న భార్యాభర్తలు, అంతకుముందు తమ ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చినట్లుగా అనుమానిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మోకురాలకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి (40), కవితారెడ్డి (35) దంపతులు హబ్సిగూడ మహేశ్వర్‌నగర్‌లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ సమీపంలోని ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. వారికి తొమ్మిదో తరగతి చదువుతున్న శ్రీతరెడ్డి (13), ఐదవ తరగతి చదువుతున్న విశ్వంత్‌రెడ్డి (10) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి గతంలో నారాయణ కళాశాలలో లెక్చరర్‌గా పని చేశాడు. గత ఆరు నెలల నుంచి ఉద్యోగం లేకపోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. సోమవారం రాత్రి సమీపంలో ఉండే బంధువులు ఫోన్ చేస్తే దంపతులు ఎత్తలేదు. దీంతో అనుమానం వచ్చి ఇంటికి రాగా చంద్రశేఖర్‌రెడ్డి, కవితారెడ్డి చెరొక గదిలో సీలింగ్ ఫ్యాన్లకు చున్నీతో ఉరి వేసుకుని కన్పించారు. ఓ గదిలో మంచంపై పిల్లలిద్దరూ చనిపోయి కన్పించారు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఓయూ పోలీసులు, నలుగురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శ్రీత అబిడ్స్‌లోని ఫిట్జీ స్కూల్లో, విశ్వంత్ హబ్సిగూడలోని జాన్సన్ గ్రామర్ స్కూల్లో చదువుతున్నట్లు తెలిసింది.

# ఈసీ తీరుపై.. అన్నీ అనుమానాలే!

ఆయన ప్రశ్నించారు. "బెంగాల్, హరియాణాల్లో నకిలీ ఓటరు కార్డులు దొరికాయి. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోయింది. దానిపై అందరూ ప్రశ్నలు లేవనెత్తారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలప్పుడూ ఇలాగే జరిగింది. ఇవన్నీ తీవ్రమైన లోటుపాట్లే. వచ్చే ఏడాది బెంగాల్, అసోం అసెంబ్లీ ఎన్నికలున్నందున ఆలోపే ఓటర్ల జాబితాలను పూర్తిగా సవరించాలి" అని డిమాండ్ చేశారు. ఈ తప్పిదాలపై దేశ ప్రజలకు ఈసీ బదులివ్వాల్సిందేనన్నారు. ఈ అంశంపై సమగ్ర చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు నిరసనలతో హోరెత్తించారు. ఎన్నికల నిర్వహణలో ఈసీ పక్షపాతరహితంగా వ్యవహరించాలని సమాజ్‌వాదీ సభ్యుడు ధర్మేంద్రయాదవ్ అన్నారు. "మహారాష్ట్రలో నెలల వ్యవధిలోనే కొత్తగా లక్షలాది ఓటర్లు ఎలా పుట్టుకొచ్చారు? ఢిల్లీలోనూ అదే జరిగింది. 2022లో యూపీలోనూ ఇదే చేశారు" అని ఆరోపించారు.

రాజ్యసభలోనూ... రాజ్యసభలో కూడా జీరో అవర్లో ఈ అంశాన్ని లేవనెత్తేందుకు విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రయత్నించారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ అందుకు అనుమతివ్వలేదు. దీనితో పాటు డజనుకు పైగా అంశాలపై 267వ నిబంధన కింద చర్చకు డిమాండ్ చేస్తూ విపక్షాలు ఇచ్చిన నోటీసులన్నింటినీ తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. దీన్ని నిరసిస్తూ కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ వాకౌట్ చేశాయి.

"మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య ఆర్నెల్లలోనే ఓటర్ల సంఖ్య భారీగా పెరిగిపోయింది. ఇదెలా సాధ్యం? దీనిపై కాంగ్రెస్‌తో పాటు విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు ఈసీ వద్ద సమాధానమే లేదు. ఓటింగ్ ప్రక్రియ కోసం ఉపయోగించిన ఫొటో ఓటర్ల జాబితాను ఎక్సెల్ ఫార్మాట్‌లో మాకు అందజేయాలని డిమాండ్ చేస్తే ఈసీ నేటికీ స్పందించనే లేదు. దేశవ్యాప్తంగా ఓటర్ల పేర్లను ఇష్టారాజ్యంగా తొలగించడం, డూప్లికేట్ ఈపీఐసీ నంబర్ల వంటి తీవ్ర తప్పిదాలు, లోటుపాట్లు ఇష్టారాజ్యాంగా చోటుచేసుకుంటున్నాయి. ఇవన్నీ ఎన్నికల ప్రక్రియ తాలూకు సమగ్రతనే సవాలు చేస్తున్నాయి. పైగా ఈ తప్పిదాలను స్వయంగా ఈసీయే అంగీకరించింది. కనుక వీటన్నింటిపై పార్లమెంటులో చర్చ జరగాల్సిందే. అందుకు మోదీ సర్కారు అంగీకరించాల్సిందే" అంటూ అనంతరం ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తద్వారా ప్రజాస్వామ్యంపై, రాజ్యాంగంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. దేశంలో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో కేంద్ర ఎన్నికల సంఘం కొన్నేళ్లుగా ఘోరంగా విఫలమవుతోందని అంతకుముందు టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ సభలో దుయ్యబట్టారు. ఇందుకు ఈసీపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "డూప్లికేట్ ఓటర్ కార్డుల అంశాన్ని సీఎం మమతే తొలిసారి లేవనెత్తారు. దీనిపై ఈసీ ఇచ్చిన వివరణ ఎన్నికల నిర్వహణ నిబంధనలకే విరుద్ధంగా ఉంది" అని ఆరోపించారు. అనుమానాలన్నింటినీ నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్రం, ఈసీపై ఉందని ఆప్ సభ్యుడు సంజయ్‌సింగ్ అన్నారు. ఇటీవలి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో హరియాణా పౌరులకు విచ్చలవిడిగా ఓటరు కార్డులిచ్చారని ఆరోపించారు. తద్వారా ఎన్నికల ప్రక్రియనే ప్రహసనంగా ఈసీ మార్చేసిందని దుయ్యబట్టారు. తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఈసీ ప్రయత్నిస్తోందని ఆర్జేడీ సభ్యుడు మనోజ్ ఝా ఆరోపించారు. "ఎన్నికల ప్రక్రియే పార్లమెంటు ఉనికికి ప్రాణం. ఎన్నికల అవకతవకలపై ఇక్కడ చర్చించేందుకు అవకాశమివ్వకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమే లేదు" అన్నారు.

## ఉప రాష్ట్రపతి జగదీప్ దన్కర్

# త్వరగా కోలుకోవాలి: ప్రధాని

న్యూఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ త్వరలో కోలుకోవాలని ప్రార్థించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. జగదీప్ అస్వస్థతకు గురికావడంతో ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రితో చికిత్స అందిస్తున్నారు. ఈరోజు(ఆదివారం) తెల్లవారుజామున దన్కర్ కు ఛాతీలో నొప్పి రావడంతో ఎయిమ్స్ కు తరలించి అత్యవసర చికిత్స అందించారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఎయిమ్స్ ఆస్పత్రికి వెళ్లి దన్కర్ ను పరామర్శించారు. దన్కర్ ఆరోగ్యం గురించి అక్కడ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. దన్కర్ త్వరగా కోలుకోవాలని మోదీ ఆకాంక్షించారు.రావాలని ప్రార్థించినట్లు మోదీ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. కాగా, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఆయనకు ఛాతి నొప్పితో బాధపడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో, తెల్లవారుజామున 2 గంటలకు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (%ూ××మీ%)కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు వైద్యబృందం తెలిపింది. ఇక, ధన్కర్ అస్వస్థత విషయం తెలిసిన వెంటనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. ఎయిమ్స్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు.

# ఐదుగురు ఎమ్మెల్సీలు ఏకగ్రీవమే!

బలాబలాలను బట్టి మూడు అధికార కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్‌కు దక్కడం ఖాయం కాగా, మిగిలిన ఐదో స్థానంలో గెలిచేందుకు ఈ అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ఒకవేళ బీఆర్ఎస్ రెండో అభ్యర్థిని నిలబెడితే ఎన్నిక నిర్వహించాల్సి వచ్చేది. కానీ ఆ పార్టీ నుంచి కేవలం ఒక్క అభ్యర్థి మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఎన్నిక నిర్వహించాల్సిన అవసరం లేకుండా పోయింది. ఈనెల 12న నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణ ప్రక్రియలు జరగనున్నాయి. నిబంధనల ప్రకారం ఉపసంహరణల ప్రక్రియ ముగిసేసరికి ఉన్న నామినేషన్లను పరిగణనలోకి తీసుకుంటారు. ఉపసంహరణల సమయం ముగియగానే ఐదు స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే మిగిలితే అందరు అభ్యర్థులు ఏకగ్రీవయిగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటిస్తారు. మొత్తం మీద పోలింగ్ నిర్వహించాల్సిన పరిస్థితులు లేకపోవడంతో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఇలావుండగా..మరో ప్రధాన పార్టీ ఎంఐఎం కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంది.

## వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైతే..

# ఏ దశలో ఉన్నా రద్దు చేస్తాం: మంత్రి పొంగులేటి

**అనర్హులకు ఇళ్లు మంజూరు చేస్తే రద్దు చేస్తామని స్పష్టీకరణ**

**దరఖాస్తుల నుండి అర్హులైన వారిని ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టాలని సూచన**

**ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్న మంత్రి**

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనర్హులకు ఇళ్లు మంజూరైనట్లు గుర్తిస్తే, నిర్మాణం ఏ దశలో ఉన్నా వాటిని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల కోసం గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని సూచించారు. జనవరి మూడో వారంలో నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల నుండి అర్హులను ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టాలని అన్నారు. అర్హులైన వారికి ఇళ్లను కేటాయించడంలో పకడ్బందీగా వ్యవహరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. దరఖాస్తులు చేసినప్పుడే అర్హతలు నిర్ధారించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వలేదన్న ఫిర్యాదు వస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రియల్ బ్రోకర్లతో రేవంత్ స్కాం



ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ)పై పరిమితులు విధించడం ద్వారా ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్)కు కృత్రిమ డిమాండ్ పెంచే కుట్ర జరుగుతోందన్నారు. హైదరాబాద్‌లో టీడీఆర్‌లను ఎవరు అడ్డగోలుగా కొన్నారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆవరణలోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో కేటీఆర్ సోమవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'త్వరలో ఎఫ్ఎస్ఐపై పరిమితులను బూచిగా చూపి టీడీఆర్‌లను తిరిగి బిల్డర్లకు అడ్డగోలు ధరలకు అమ్మేందుకు రేవంత్ ముఠా సిద్ధంగా ఉంది. ఎఫ్ఎస్ఐపై ఉమ్మడి ఏపీలో వై.ఎస్. ప్రభుత్వం అవలంబించిన విధానాన్నే బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కొనసాగించింది. గతంలో టీడీఆర్ పద్ధతిలో రూ. వేల కోట్ల విలువచేసే 400 ఎకరాలను జీహెచ్ఎంసీ ప్రజావసరాల కోసం సేకరించింది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లకుండా పౌరులకు ఉపయోగపడే ఈ విధానాన్ని రేవంత్ అక్రమ సంపాదనకు మార్గంగా ఎంచుకున్నాడు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ జరిపించాలి'అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**అవినీతి మార్గాలు తెలిసింది రేవంత్‌కే..**

'దేశ చరిత్రలో అవినీతి మార్గంలో డబ్బు సంపాదనకు అత్యధిక మార్గాలు తెలిసింది రేవంత్‌కే. ఆయన పాలనలో ప్రైవేటు దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయం తగ్గింది. కేంద్రంతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకోవడానికే రేవంత్ తరచూ ఢిల్లీ వెళు తున్నాడు. రేవంత్, కిషన్‌రెడ్డి దొంగాట ఆడుతూ జనం దృష్టిని మళ్లించే ప్రయత్నంలో ఉన్నారు. రేవంత్‌ను ఉద్దేశించే కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

**'స్థానికం', ఉపఎన్నికల ఉద్దేశంతోనే మండలి ఎన్నికకు దూరం**

స్థానికసంస్థల ఎన్నికలు, 10 అసెంబ్లీ స్థానాల్లో ఉపఎన్నికలు వస్తాయనే ఉద్దేశంతోనే శాసనమండలి పట్టభద్రుల స్థానం ఎన్నికకు దూరంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల బేరసారాలకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే రెండో అభ్యర్థిని మండలి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలపలేదని కేటీఆర్ చెప్పారు.

**అసెంబ్లీకి కేసీఆర్ హాజరవుతారు**

గవర్నర్ ప్రసంగంతోపాటు బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని కేటీఆర్ తెలిపారు. అయితే ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడే పిచ్చిమాటలు, పనికిరాని మాటలు, బూతులు వినాల్సిన అవసరం కేసీఆర్‌కు లేదని ఒక కొడుకుగా, పార్టీ కార్యకర్తగా తన అభిప్రాయమన్నారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్ నేతలు, రేవంత్ ఆవగింజంత కూడా సరిపోరని వ్యాఖ్యానించారు.

**మళ్లీ ఫార్ములా-ఈ నోటీసులు రావచ్చు..**

ఈ నెల 16 నుంచి 27లోగా మళ్లీ తనకు ఫార్ములా-ఈ కేసు పేరిట విచారణ నోటీసులు రావచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. 'ఫార్ములా-ఈ'ని ప్రశ్నిస్తున్న వారు రూ. 200 కోట్లతో రేవంత్ ప్రభుత్వం నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు ఏం ఒరుగుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. బయటి దేశాల్లో జరుగుతున్న మరణాలను రేవంత్ తనకు అంటగట్టడం విడ్డూరమని.. తాను కేసీఆర్ అంత మంచివాడిని కానని వ్యాఖ్యానించారు. బీసీలకు రిజర్వేషన్లపై రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఆమరణ దీక్ష చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతులుగా ఎదగాలి- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ బుక్ లైట్ పుస్తకాల పంపిణీ





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం అనాజిపురం,హనుమపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, ఆర్.ఎస్.కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్టూడెంట్ మిత్ర, కెరియర్ గైడెన్స్ బుక్ లైట్ పుస్తకాలను అందించారు.ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూవిద్యార్థులు బాధ్యతగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు కనిపిస్తుంది అన్నారు. చదువుతో పాటు ప్రవర్తన, నడవడిక, సమాజం పట్ల బాధ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, విద్యా బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం, తోటి విద్యార్థులు పట్ల స్నేహం సహాయ సహకారాలు వంటి గుణాలను పెంపొందించుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ చేస్తున్న సేవలు విద్యార్థుల విద్యకు, వారి పై చదువులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేస్తున్న కృషి చాలా గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్ మిత్ర సంస్థ ప్రతినిధి చుక్కల రాము, బాత్క అశోక్ యాదవ్, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాల్లోనే మెరుగైన విద్య

## లికెఎన్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునారెడ్డి



మిర్యాలగూడ , మార్చి 10:-( వార్త మిర్రర్)ప్రభుత్వ విద్యాసంస్థలు సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలను కల్పించడంలో ప్రధాన పాత్ర వహిస్తున్నాయని, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా వేరువేరుగా ఉన్న విద్యార్థులకు గుణాత్మక, మెరుగైన విద్యను అందించడానికి కావాల్సిన అవకశాలను ప్రభుత్వ కళాశాలలు కలిగి ఉన్నాయి కనుక విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మల్లిరెడ్డి భీమార్జునరెడ్డి పిలుపునిచ్చారు. కళాశాల ప్రచార నిమిత్తం గోడపత్రికను, కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ కళాశాలలో శిక్షణ పొందిన అధ్యాపకులతో పాటు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబులు, మంచి నీటి సౌకర్యం కొరకు ఆర్ఓ ప్లాంటు, పారిశుద్ధ్యం, ఇతర సాంకేతిక వసతులు కలిగి ఉన్నాయని తెలిపారు.నూతన భవనం, ల్యాబుల నిర్మాణం,ఈ సంవత్సరం సుమారు ఐదు కోట్ల రూపాయలతో నూతన భవన నిర్మాణం జరగడమే కాక ల్యాబులను విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమైనదని ఆయన తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు సమాజం పట్ల, విలువల పట్ల, సమానత్వం, వ్యక్తిత్వ వికాసం మరియు మానవ హక్కుల మీద అవగాహన పెరిగేలా విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. పిజి ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులుకళాశాలలో విద్యార్థులకు రెగ్యులర్ తరగతుల అనంతరం పిజి ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు, స్కిల్ బిల్డి%శి%గ్ అండ్ ట్రైనింగ్ (ఎస్బిటీ) అనేపేరుతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, సంభాషణా నైపుణ్యాలు, నాయకత్వం, సామాజిక బాధ్యతలు వంటి అంశాలపై బహుముఖ ప్రజ్ఞ పెరిగే విధంగా తరగతులు నిర్వహింప బడుతున్నాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్సీ జాబితాపై బీజేపీ , టీడీపీ మ్యానిఫెస్టోలు...

# 2016 అసెంబ్లీలో మాట్లాడిన ఏ.రేవంత్ మాట నిలబెట్టుకోవాలి - గోపి రజక

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### 11 రాష్ట్రాలను ఎస్సీల్లో కలిపితే ఇందిరమ్మ కలలు సాకారం చేసినవారైతారు

### - ఏదునూరి నరేష్



జనగామ, మార్చి 10(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్): జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో సోమవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ అధ్యక్షుతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ ప్రభుత్వం వస్తే రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని అదేవిధంగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని రెండు ప్రధాన పార్టీలు హామీ ఇవ్వడంతో పాటు 2016 డిసెంబర్ 26న కోడంగల్ టీడీపీ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రజక కులస్తుల సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ జాబితాలో తక్షణమే తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు చూపిస్తూ స్పీకర్ మధుసూదనా చారి సమక్షంలో మాట్లాడిన వారు నేడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి రజకుల పట్ల చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకుల సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ మాట్లాడుతూ ఆనాటి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 56/1984 ఆర్డినెన్స్ ద్వారా దేశంలో ఉన్న 18 రాష్ట్రాల ధోబీలు ఎస్సీ హోదాని పొందగలి మిగతా 11 రాష్ట్రాలు పొందలేకపోయాయి తెలంగాణ రాష్ట్ర రజక కులస్తులను చేర్చి ఇందిరమ్మ కలలను సాకారం చేస్తూ మీ మాటను నిలబెట్టుకోవాలని వారన్నారు. జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉల్లెంగల యాదగిరి,కీ.శే. సాంబరాజు రవి బార్య సాంబరాజు దివ్య,జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి యాకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాసర్ల యాకలక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు , జిల్లా యూత్ అధ్యక్షులు ఓరుగంటి రాజు,జిల్లా సీనియర్ నాయకులు కోలిపాక నర్సిములు, జిల్లా ఉపాధ్యక్షులు మేడిపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఉల్లెంగల రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీగా కరారైన విజయ శాంతికీ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు రహీమ్ షరీఫ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయ శాంతి నీ ఖరారు చేయడంతో ఈరోజు వారు నామినేషన్ పత్రాలను సమర్పించడం కోసం శాసన సభ లో రావడం సందర్భంగా వారికి మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకురాలు అయినటువంటి విజయ శాంతి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఖరారు చేయడంతో ఒక మహిళను శాసన మండలి కి ఎన్నిక చేయడం ద్వారా మహిళల గౌరవం మరింత ఉన్నత స్థానంలో నిలబెట్టినందుకు అధిష్టానానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ధన్యవాదాలు తెలియచేశారు.

# మహిళ చైతన్య దీప్తి అందరికీ ఆదర్శ ప్రాయం సావిత్రిబాయి

## ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రిగా, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే రిజర్వేషన్ల కోసం, సామాజిక న్యాయం కోసం, మహిళలకు విద్యావకాశాల కోసం విశేషంగా కృషి చేయడంతో పాటు, కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన గొప్ప వ్యక్తి. ఎన్నో నిర్బంధాల మధ్య మహిళలకు విద్య అందించాలని సావిత్రి బాయి తపించి సొంత వనరులతో విద్యాలయాలు స్థాపించారు అని అన్నారు.మహిళా చైతన్య దీప్తి, సావిత్రి బాయి ఉద్యమ స్ఫూర్తి అందరికీ ఆదర్శ ప్రాయం. అన్నారు



# సావిత్రి భాయ్ పూలే 128వ వర్ధంతి

మిర్యాలగూడ మార్చి 10:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డులో నేతాజీ మెమోరియల్ హైస్కూల్లో సావిత్రి భాయ్ పూలే 128వ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, ముఖ్య అతిథులు బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, ఎస్సి జిల్లా అధ్యక్షులు చిత్రం ఉమ, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వారీ సేవలను గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యయులు బిమ్లానాయక్, ఉపాధ్యాయులు అలివేలు, నూరి, సునీత, కళ్యాణి, జబీన్, శామ్యూల్, వసంత, శోభ, సత్యం, సైదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు



# విద్యార్థులకు ప్యూరీ ఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 10

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో వి.యం.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్యూరీ ఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు, వియంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పిఆర్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళఅమరనాథ్ రెడ్డి లు ప్లాంట్ ను సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లోప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్.యు.పి.పి.టి.జి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు పోన్నం రమేష్ గౌడ్, కన్నెవేని మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు చెరుకు మహేశ్వర శర్మ, గాజెంగి రాజేశం, ముక్కెర శేఖర్, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నాగలక్ష్మి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ కుటుంబానికి ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత ఆర్థిక చేయూత.

### - కుల మతాలకతీతంగా ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సేవలు హర్షనీయం- జనగాం పాండు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) భువనగిరి మండలం తుర్కాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సయ్యద్ ముక్కుమ్ అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన వంతు సహాయంగా 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేత జనగాం పాండు మాట్లాడుతూ భువనగిరి మండలంలో కుల మతాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,నిరుపేదలకు ఆపద వస్తే ఆర్థిక సహాయం అందిస్తున్న (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ సేవలను కొనియాడారు,భువనగిరి మండల నిరుపేదలకు, ఈ ప్రాంత ప్రజలకు (ఆర్ఎస్ కె) ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఒక ధైర్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తుర్కాపురం మాజీ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ యాదవ్, అనాజిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్, మాకోలు భాను యాదవ్ పాల్గొన్నారు



# సామూహిక శ్రీసాయిసత్య వ్రతాలు

మిర్యాలగూడ మార్చి 10:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో సోమవారం శ్రీ సాయి సత్య వ్రతములను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకంల అనంతరం భక్తుల సామూహికంగా వ్రతములు చేశారు. పెద్ద ఎత్తున దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, వాసు, పద్మ, సీత, కళ్యాణి, భవాని, సుకన్య పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కొప్పుల నర్సింహారెడ్డి



ఎల్బీనగర్,10 మార్చి :

మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ గా జిహెచ్ఎంసి బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, డివిజన్ కార్పొరేటర్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆలయ కమిటీ సభ్యులు అంతా కలిసి ఏకగ్రీవంగా కొప్పుల నరసింహారెడ్డి నరసింహారెడ్డిని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఆలయ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పిస్తానని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎం. నరసింహారెడ్డి. సాయినాథ్, కొప్పుల ఉపేందర్ రెడ్డి. రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, సత్తయ్య, డి ఎస్ రామ రావు, ప్రదీప్ కుమార్, కే. జగన్ మోహన్ రెడ్డి, జి. రవీందర్ రెడ్డి, బి. రత్నాచారి లను ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.




# మిర్యాలగూడలో మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసం...ఒకరు అరెస్ట్

## కారు, ఐ ఫోన్లు, 8 స్కూటర్లు, 7 వాషింగ్ మిషన్లు,11 టివీలు స్వాధీనం

### డిఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, మార్చి 10:-( వార్త మిర్రర్)

సభ్యులను చేర్పిస్తే వారికి కమిషన్ ఇస్తామని ఆశ చూపి మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో వెలుగు చూసింది. అట్టి కేసు వివరాలను డీఎస్పీ రాజశేఖర్ రాజు సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వెల్లడించారు. వరంగల్ జిల్లా హనుమకొండ పట్టణం ఎక్సైజ్ కాలనీ చెందిన మోటపోతుల వెంకటేష్ గత ఎనిమిది నెలల క్రితం మెటీరియల్ ఎంపైర్ ఎల్ఎల్పి కంపెనీ స్థాపించి రిజిస్ట్రేషన్ చేసి మ్యాగ్నెటిక్ తెరపి ప్రొడక్ట్స్ అమ్ముతూ మల్టీ లేవల్ మార్కెటింగ్ ప్రారంభించారు. 9945, 16500 రెండు స్లాబులు నిర్ణయించి అలా చెల్లించిన వారికి ఆ స్లాబ్ ప్రకారం వస్తువులు ఇవ్వడంతో పాటు ఒక ఐడి క్రియేట్ చేసి అలా ఒక్కొక్కరు ఇద్దరు చొప్పున కంపెనీలో జాయిన్ చేయిస్తే ప్రతి ఐడీకి 1200, 2400 చొప్పున పారితోషికం ఇస్తామని నమ్మబలికి మిర్యాలగూడ ,సూర్యాపేట ,వరంగల్ లో సుమారు 600 మంది నిరుద్యోగులను చేర్పించి మోసం చేసినట్టు తెలిపారు. భారీ కమిషన్ తో పాటు విలువైన వస్తువులు పారితోషకంగా ఇస్తామని నమ్మబలికి మోసం చేశాడని మిర్యాలగూడ చెందిన బొంగరాల సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు సోమవారం నిందితుడైన మోటాపోతుల వెంకటేష్ ను అరెస్ట్ చేసినట్టు చెప్పారు. అతని వద్ద 8.40 లక్షల విలువ చేసే 11 టీవీలు, ఏడు వాషింగ్ మెషిన్లు, 8 స్కూటర్లు, ఐఫోన్, ఒక కారును స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఈ కంపెనీకి ఎంత ఇంకెవరైనా మోసపోయినట్లయితే పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిఐ పి నాగార్జున, ఎస్సై సైదిరెడ్డి, బి. శ్రీనివాస్ కానిస్టేబుల్ వీరబాబు ఉన్నారు



## వనస్థలిపురం హుడా కాలనీ ఫేస్ 2 లోని శ్రీ పోచమ్మ ఆలయంలో సోమవారం ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

### ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు చేసిన దాతలు భవాని రాజశేఖర్ విజయ, భవాని ప్రమోద్ కుమార్ అనిత దంపతులు

ఎల్బీనగర్,10 మార్చి : వనస్థలిపురం డివిజన్ హుడా కాలనీ ఫేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ దాతలు భవాని రాజశేఖర్ విజయ, భవాని ప్రమోద్ కుమార్ అనిత దంపతులు, ఆలయ కమిటీ ప్రతి నిధులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో ఉదయం7 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్టాపన భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల పాటు ధ్వజస్తంభ ఏర్పాటు ఉత్సవాలలో సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు బద్దం రామిరెడ్డి, కాలనీ అధ్యక్షులు గాండ్ల ఆనంద్ రాజ్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్. రాములు, ఆలయ కమిటీ సభ్యులు ఎం. శ్రీనివాసరావు, కే. సతీష్ కుమార్ గుప్తా, ఏ. నాగేష్, జి.వెంకట్, ఆలయ పూజారులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




## వికలాంగులకు 1,17,328రూపాయల విరాళాలు అందజేసిన కృష్ణవేణి విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ( తిరుమల శంకర్) మార్చి 10జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కి కొద్ది రోజుల క్రితం సోచ్ ఫౌండేషన్, వారు వచ్చి ప్రార్థన సమయంలో వారి సంస్థ గురించి కొన్ని విషయాలు విద్యార్థులకు చెప్పి వారు త్వరలో హైదరాబాదులో అందులకు వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తున్నాం అని తెలియజేశారు. దీనికి కావలసిన సహాయ సహకారం విద్యార్థుల నుంచి ఆశించారు. తదనంతరం పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతి రావు గారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సమాజసేవ మరియు వ్యక్తిత్వం చాలా అవసరమని సమాజంలో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు సేవ చేసే గుణం పెంపొందించుకోవాలి అని విద్యార్థులకు ఉపదేశించారు. ఈ విషయాన్ని అనుసరించి విద్యార్థులు(1వ నుండి 9వ తరగతి) ఈరోజు వరికి మొత్తం 1,17,328 (ఒక లక్ష పదిహేడు వేల మూడు వందల ఇరవై ఎనిమిది) రూపాయలు ఈరోజు పాఠశాల ప్రార్థన సమయంలో సోచ్ ఫౌండేషన్ సభ్యులకు అందజేశారు. ఈ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఇంతటి విరాళాన్ని అందజేయడానికి తోడ్పడిన పాఠశాల యాజమాన్యానికి మరియు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు, మెడల్స్, మరియు మెమొంటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జే తిరుపతి రావు, ప్రిన్సిపాల్ జే వేణుగోపాల్ రావు, సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## శంకర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ, మార్చి 10:-( వార్త మిర్రర్)కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి కేతావత్ శంకర్ నాయక్ నామినేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి.. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ ఆర్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




## ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి

### - బీసీ సంఘం అధ్యక్షులు గొడుగు బాల్ చందర్

కల్వకుర్తి మార్చ్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతిని కల్వకుర్తి తాలుకా బీసీ సంఘ నాయకుల మేకల రాజేందర్. గొడుగు బాల్ చందర్. ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్మల శ్రీకాంత్ ముదిరాజ్. మబ్బు సాయిలు మాదిగ. గంగాధర్ చారి. రాంభూపాల్ రెడ్డి. దారమోని గణేష్ .రామ్ పర్వతాలు. కృష్ణ గౌడ్. బిజెపి పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్. గదమోని సురేందర్.మల్లేష్, రమేష్ గౌడు. రాజు. రమేష్. నరసింహ. తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ రష్‌కు కారణాలివే.. ఈ ఏడాదీ మదుపరులకు హాట్ ఫేవరేట్ బంగారమే. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు.. తమకు వాటిల్లే నష్టాల నుంచి రక్షణగా పుత్తడినే ఎంచుకుంటున్నారు.

న్యూఢిల్లీ, మార్చి 10: ఈ ఏడాదీ మదుపరులకు హాట్ ఫేవరేట్ బంగారమే. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు.. తమకు వాటిల్లే నష్టాల నుంచి రక్షణగా పుత్తడినే ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే గడిచిన 12 నెలల్లో పసిడి ధర 40 శాతానికిపైగా ఎగబాకింది. అయితే ఇదొక్కటే గోల్డ్ రేట్లను పరుగులు పెట్టిస్తున్న కారణమా? అంటే కాదనే చెప్పాల్సి వస్తున్నది. ఈ గోల్డ్ రన్ వెనుక ఒక్క కారణమే ఉందంటే ఎంతమాత్రం సరికాదు మరి. అయితే ఇంకేంటి? బంగారం ధరలు రికార్డుల్లో పరుగులు పెట్టడానికి ప్రధాన కారణాలను విశ్లేషిస్తే..అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్‌జూన్ 2022లో అమెరికా ద్రవ్యోల్బణం 9.1 శాతం గరిష్ఠాన్ని తాకింది. నిజానికి ఆ ఏడాది మార్చి నుంచే ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్.. ధరల అదుపునకు వడ్డీరేట్లను పెంచ డం మొదలుపెట్టింది. అయినప్పటికీ ఫలితం శూన్యం. దీంతో జూలై 2023దాకా రేట్లను ఫెడ్ రిజర్వ్ పెంచుతూనే పోయింది. ఆ తర్వాత కూడా సెప్టెంబర్ 2024 వరకు వడ్డీరేట్లను తగ్గించకుండా గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచింది. భారత్‌లోనూ ఆర్బీఐ ఇదే రకమైన ద్రవ్య విధానాన్ని అవలంభించిన విషయం తెలిసిందే. అయితే ఇన్వెస్టర్లు డాలర్ కంటే గోల్డ్ సురక్షితమని భావించి పెద్ద ఎత్తున కొనడం మొదలు పెట్టారు. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఫిబ్రవరి 2024 నుంచి పసిడి ధరలు పెరగడం మొదలైంది. కానీ గతకొద్ది నెలలుగా ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గిస్తూ వస్తున్నది. ఇప్పటికే 100 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. అయితే ద్రవ్యోల్బణం ఇంకా ఎక్కువగానే ఉండటంతో చివరి ద్రవ్యసమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచింది. ఈ పరిణామం గ్లోబల్ మార్కెట్‌లో ధరలను అధిక స్థాయిల వద్దే ఉంచేలా చేస్తున్నది.సెంట్రల్ బ్యాంకులుప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని భారీగా కొని నిల్వ చేసుకుంటున్నాయి. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇవి చక్కగా ఉపయోగపడుతాయని రిజర్వ్ బ్యాంకులు గట్టిగా విశ్వసిస్తున్నాయి. ఈ క్రమంలోనే భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు పెరిగినప్పుడు డిమాండ్ మరింత పెరుగుతున్నది. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పుడు, ఆ తర్వాత చైనా-తైవాన్ మధ్య సంఘర్షణలు తలెత్తినప్పుడు, ఇజ్రాయెల్-హమాస్ దాడులు జరిగినప్పుడు పసిడి కొనుగోళ్లను సెంట్రల్ బ్యాంకులు పెంచుతూపోయాయి. భారత్, చైనా ఈ విషయంలో ముందుంటున్నాయి.స్వదేశంలోకి తరలింపులుసెంట్రల్ బ్యాంకులు కేవలం బంగారాన్ని కొనడమే కాదు.. ఇన్నాళ్లూ విదేశాల్లో దాచిపెట్టిన పసిడి నిల్వలను తమ దేశంలోకి తీసుకొచ్చుకుంటున్నాయి. భారత్, అమెరికాసహా పలు దేశాల రిజర్వ్ బ్యాంకులు, ఇన్వెస్టర్లు, ట్రేడర్లు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వాల్ట్‌ల్లో బంగారాన్ని దాచిపెడుతున్నాయి. అయితే గత ఏడాది నుంచి ఈ పుత్తడి నిల్వలను తమతమ దేశాల్లోకి అంతా తీసుకెళ్తున్నారు. తమ సొంత వాల్ట్‌ల్లో భద్రపర్చుకుంటున్నాయి. దీనికి అసలు కారణం తెలియకపోయినా.. ట్రంప్ టారిఫ్‌లు లేదా ఇతర సుంకాల నేపథ్యంలో ముప్పు పొంచి ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.రష్యన్ ఫారిన్ ఎక్సేంజ్ హోల్డింగ్స్‌ల్లో దాదాపు 300 బిలియన్ డాలర్లను అమెరికా, దాని మిత్ర



దేశాలు బ్లాక్ చేశాయి. దీంతో మన సొమ్ము మన దగ్గరే ఉంటే ఉత్తమమన్న ఆలోచనకు అన్ని దేశాలూ వస్తున్నాయి. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత న్యూయార్క్ కొమెక్స్ ఎక్సేంజ్‌కు గోల్డ్ షిప్‌మెంట్స్ దాదాపు 75 శాతం పెరగడం గమనార్హం. బ్రిటన్ వాల్ట్‌ల్లో నుంచి బంగారాన్ని వెనక్కి తీసుకుంటుండటంతో భౌతిక బంగారానికి అక్కడ డిమాండ్ ఒక్కసారిగా పెరుగుతున్నది. గ్లోబల్ మార్కెట్‌లో ధరల పెరుగుదలకూ ఇది కూడా కారణమే.మార్కెట్ డిమాండ్‌బహిరంగ మార్కెట్ల నుంచి పుత్తడికి డిమాండ్ పెరుగుతుండటం కూడా ధరలను ఎగదోస్తున్నది. జ్యుయెల్లర్స్, ఇండస్ట్రీ, ఇన్వెస్టర్లు, సెంట్రల్ బ్యాంకులు, రిటైల్ కస్టమర్ల నుంచి బంగారానికి ఆదరణ పెరుగుతూపోతున్నది. గత ఏడాది రికార్డు స్థాయిలో 4,974 టన్నుల గోల్డ్ డిమాండ్ నమోదైంది. దీని విలువ మునుపెన్నడూ లేనివిధంగా 382 బిలియన్ డాలర్లను తాకింది.వాణిజ్య యుద్ధంఅమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ప్రతీకార సుంకాలకు దిగుతుండటంతో ట్రేడ్‌వార్ భయాలు చుట్టుముడుతున్నాయి. మెక్సి కో, కెనడాలతోపాటు చైనా, భారత్ మరికొన్ని దేశాలపై పెద్ద ఎత్తున సుంకాలను పెంచుతామని హెచ్చరిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే కొన్ని దేశాలపై అమలు చేస్తుండగా, మరికొన్నింటిపై వచ్చే నెల నుంచి మొదలు కానున్నాయి. ఇది స్టాక్ మార్కెట్లను కూలదోస్తున్నది. ఫలితంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపునకు మళ్లిస్తున్నారు. ఇదొక్కసారిగా డిమాండ్‌ను పెంచుతున్నది. గత ఏడాది భారతీయ మార్కెట్‌లో తొలిసారి తులం 24 క్యారెట్ బంగారం గరిష్ఠంగా రూ.89,450 పలికిన సంగతి విదితమే. గ్లోబల్ మార్కెట్‌లోనూ ఔన్స్ 2,950 డాలర్ల దరిదాపుల్లోకి వెళ్లింది.

## రూపాయి బెంబేలు రూపాయికి మరిన్ని చిల్లులుపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, టారిఫ్ అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతోపాటు విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోతుండటంతో దేశీయ కరెన్సీ విలువ సోమవారం ఒకేరోజు 36 పైసలు పడిపోయింది.

డాలర్‌తో పోల్చితే 87.31 వద్దకుముంబై, మార్చి 10: రూపాయికి మరిన్ని చిల్లులుపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, టారిఫ్ అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతోపాటు విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోతుండటంతో దేశీయ కరెన్సీ విలువ సోమవారం ఒకేరోజు 36 పైసలు పడిపోయింది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ వారం కనిష్ఠ స్థాయి 87.31కి జారుకున్నది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు పతనం చెందడంతో కరెన్సీ మార్కెట్లో సెంటిమెంట్‌ను నిరాశపరిచిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 87.24 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీఎక్స్చేంజ్ రేటు ఇంట్రాడేలో 87.36 కనిష్ఠ స్థాయిని తాకింది.చివరకు 36 పైసలు నష్టపోయి 87.31 వద్ద స్థిరపడింది. గత నెల 25న రూపాయి ఒకేరోజు 47 పైసలు నష్టపోయిన విషయం తెలిసిందే. దీనితర్వాత ఈరోజు అత్యధికంగా పడిపోయింది. డాలర్‌తో పాటు మిగతా ఆరు కరెన్సీలు కూడా పతనం చెందాయి. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ బ్రెంటాయిల్ స్వల్పంగా పెరిగి 70.56 డాలర్లు పలుకగా, సెన్సెక్స్ 217.41 పాయింట్లు కోల్పోయింది. దీంతో ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు(ఎఫ్ఐఐ)లు రూ.485.41 కోట్ల పెట్టుబడులను వెనక్కితీసుకున్నారు.మళ్లీ నష్టాల్లోకి మార్కెట్లుదేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఇండస్ట్రియల్స్, చమురు అండ్ గ్యాస్ రంగ షేర్లలో చివరి గంటలో భారీగా అమ్మకాలు చోటు చేసుకోవడం సూచీలు నష్టాల్లోకి జారుకోవడానికి ప్రధాన కారణం. వరుసగా ఎనిమిది సెషన్లుగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్



సోమవారం 217.41 పాయింట్లు పతనం చెంది 74,115.17 వద్ద స్థిరపడింది.ప్రారంభంలో 74,741 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకిన సూచీ ఇంట్రాడేలో 74,022.24 పాయింట్లకు పడిపోయింది. మరో సూచీ నిఫ్టీ సైతం 92.20 పాయింట్లు కోల్పోయి 22,460.30 వద్ద స్థిరపడింది. దీంతో మదుపరులు రూ.4 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.4,43,269.25 కోట్లు కరిగిపోయి రూ.3,93,85,818.73 కోట్లు(4.51 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది.

# మనువాదమే మహిళల అనిచివేతకు కారణం


### డి.వై.ఎఫ్.ఐ

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....మనువాదమే మహిళల అణిచివేతకు కారణమని ప్రజలంతా మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండేపల్లి సరోజ, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ పిలుపునిచ్చారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్ లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారం తో తను మొదట చదువు నేర్చుకొని తరువాత మహిళాలకు చదువు నేర్పడం జరిగింది. ఈ క్రమంలో అనేక అవమానలను ఎదుర్కొన్న సావిత్రిబాయి పూలే తను మాత్రం మహిళలకు చదువు నేర్పడం జరిగింది. తను వెళ్తున్న క్రమంలో టమాటాలు, పెడ్డ చల్లినా మళ్ళీ మార్చుకొని చదువు చెప్పడం జరిగింది. ఆ రోజులో చిన్న వయసులో వివాహాలు జరగడం తో వితంతులకు మళ్ళీ వివాహాలు జరిపారు. మనువాదనికి వ్యతిరేఖంగా పోరాటం చేసిన మహనీయులు పూలే దంపతులు అని కొనియాడారు.డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో నాయకులు కుంభం కృష్ణారెడ్డి,




రఘువరన్, కిరణ్, కుమార్ నాయక్,మహేష్, శివ, రాజేష్, క్రిష్ణ,అమూల్య, రాజు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో ఘనంగా బ్రూస్ లీ షోటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా బెల్ట్ అవార్డింగ్ 15వ వార్షికోత్సవ వేడుకలు



......వేడుకల్లో పాల్గొన్న సినీనటుడు సుమన్... భహుమతులు ప్రదానం సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 10 మార్షల్ ఆర్ట్స్ పాఠశాల, కళాశాల స్థాయిలో వారంలో మూడు రోజుపాటు ఓ క్లాస్ (30 నిమిషాలు) నేర్పించేలా తప్పని సరి చేయాలని సినీ హీరో సుమన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తార్నాకలో ఆదివారం రాత్రి బ్రూస్లీ షాటో ఖాన్ కరాటే. అసోసియేషన్ ఆఫ్ ఇండియా 15వ వార్షికోత్సవ వేడుకలు, మెగా బెల్ట్ అవార్డింగ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ డైరెక్టర్ ఎన్. శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హీరో సుమన్, పోలీసు అధికారులు డిఎస్పి లకావత్ దేవలాల్ నాయక్, జైళ్ల శాఖ సూపరెండెంట్ శివకుమార్ గౌడ్ తదితరులు హాజరై పలువురికి బెల్టులు, సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ తోనే నేను జీవితంలో సినిమా రంగంలో రాణించానని గుర్తు చేశారు. మార్షల్ ఆర్ట్స్ ను




ప్రమోషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను 11 సంవత్సరాల నుంచి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్న తన అనుభవాలను వివరించారు. కరాటేతో మెంటల్ అండ్ ఫిజికల్ ఫిట్నెస్, సెల్ఫ్ డిఫెన్స్ తో పాటు ధైర్యం, క్యారెక్టర్ నిర్మాణం చేసుకోవచ్చునన్నారు. విద్యతో పాటు క్యారెక్టర్ ఉంటేనే ఉన్నతమైన స్థానాలకు ఎదుగుతామన్నారు. కరాటే మాస్టర్ ఎండకు, చలికి, వర్షానికి భయపడదన్నారు. అవతలి నుంచి నలుగు వ్యక్తులు కొడితే తట్టుకునే శక్తి రావాలి అదే మార్షల్ ఆర్ట్స్, కరాటే ప్రత్యేకత అన్నారు. సెక్యూలర్ ఆర్ట్ గేమ్ మార్షల్ ఆర్ట్ అన్నారు. కష్టపడి పెంచిన తమ తల్లిదండ్రుల పేరును చెడగొట్టే డ్రగ్స్ కు దూరంగా ఉండాలనీ యువతకు సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ సోషల్ వర్కర్, ఆర్. ఆర్ బిల్డర్. శ్రీనివాస్ (వాసు)ను నటుడు సుమన్ ఘనంగా తస్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, గాయకులు అందెశ్రీ, నారాయణ స్కూల్ పీఈటి నరేష్ . సుశీల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తాటికోల్ గ్రామంలో ఇసుక రీచ్ అనుమతిని రద్దు చేయాలి

**బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులుఆధ్వర్యంలో ఆర్డివో, ఎంఆర్వో ఎంపిడిఓ లకు వినతిపత్రాలు**

దేవరకొండ మార్చి 10 వార్త మిర్రర్ :తాటికొల్ గ్రామంలో ఇసుక రీచ్ కు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన్నట్లు తెలిసిందిని,,అట్టి అనుమతిని రద్దు చేయాలనీ దేవరకొండ ఆర్ డి వో, ఎంఆర్ వో, ఎంపీడీఓ లకు వినతిపత్రం ఇస్తున్నామని,గతంలో కూడ 2018లో ఇలాగే %ఋవీణజ% వారు ప్రైవేట్ వ్యక్తికి ఇసుక రవాణకు అనుమతి ఇవ్వగ అప్పుడు గ్రామస్తులు అందరు ఏకమై అడ్డుకోవడం జరిగిందని,, ఆ సందర్బంలో గ్రామంలోని 14 మంది యువకులపై అక్రమ కేసులు కూడ పెట్టడం జరిగిందని,గ్రామం కోసం వారి జీవితాలను పన్నంగా పెట్టి ఆ రోజు పోరాడరని ఇప్పటి వాళ్లు కోర్ట్ చుట్టూ పేసిలని తిరుగుతుర్రు అని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది...ఇవ్వన్నీ తెలిసిన ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులను సంప్రదించకుండనే, తప్పుడు సర్వేలతో ఇసుక రవాణకు అనుమతి ఇవ్వడం జరిగిందనిబొడ్డు గోపాల్ తెలిపారు...వాగు మీద ఆధారపడి దాదాపు వందల మంది వ్యవసాయం చేస్తున్నరని వారికి జీవనదారమైన వాగులో ఇసుక తరలిస్తే రైతులు రోడ్డు మీద పడడం జరుగుతుందిని వారు తెలిపారు...అలాగే గ్రామ ప్రజల సాగు కి త్రాగు కి ప్రధాన నీటి వనరు అయినా వాగులో ఇసుక రవాణా చేస్తే బుగర్భ జలాలు తగ్గి తీవ్ర కరువు పరిస్థితులు ఎదుర్కోవాలిసి వస్తుందని వారు వాపోయారు...కావున మా గ్రామ ప్రజల గోడు వినాలని ఇసుక రవాణాను



వెంటనే నిలిపివెయ్యాలని గ్రామ ప్రజలందరం ప్రభుత్వన్ని కోరుకుంటున్నాం అని బొడ్డు గోపాల్ గౌడ్ తెలియజేసారు...ఈ కార్యక్రమంలో బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులు గౌడ్, చల్లమల అంజయ్య, జూలూరు బాలనరి, షైక్ సయ్యద్,చల్లమల విజయ్, జూలూరు ధనరాజు, జూలూరు శ్రీను, గౌని యాదయ్య, ఏరుకుల సందీప్, చల్లమల నరేష్, జూలూరు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ క్షేత్రాలపై జరుగుతున్న దాడులను ఖండించిన సమతా సైనిక్ దళ్

**బౌద్ధ క్షేత్రాలపై బుద్ధిస్తులపై అంబేద్కర్ ఇస్తుల పైన దాడులకు పాల్పడితే ఊరుకోం**

**దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న**

దేవరకొండ మార్చి 10 వార్త మిర్రర్ ::ప్రపంచవ్యాప్తంగా గౌతమ బుద్ధుని బోధనతో శాంతి సమానత్వాన్ని నెలకొల్పే బౌద్ధ ఆలయాల పైన బుద్ధిస్తులపైన అంబేద్కర్ దృష్టిలో పైన దళితుల పైన జరుగుతున్న దాడులను నిరసిస్తూ నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం స్థానిక ఆఫీసులో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర శాఖ. పిలుపుమేరకు నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం స్థానిక ఆఫీసులో ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.భారత రాజ్యాంగం వర్ధిల్లాలి,బౌద్ధఆలయాలుపరిరక్షించబడాలి, బౌదులపై దాడులను ఆపడం కోసంకేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు సంఘండిమాండ్ద్వారాతెలియజేసేశారు. దేవరకొండ నియోజకవర్గ ఆఫీసులో కార్యక్రమంనిర్వహించడం జరిగింది. డాక్టర్ బుర్రి వెంకన్న మాట్లాడుతూ అంత ర్జాతీయ సంస్థ యునెస్కో గుర్తించి న ప్రశాంత ప్రదేశమని సర్టిపై చేసిన బుద్ధగయలో మహాబోధి విహార్ మహాబోధి ట్రస్టులో బ్రాహ్మణులు చొరబడి అక్కడి ప్రశాంతతను భగ్నం చేస్తూ, భిక్షువులపై దాడి చేస్తూన్న మత చాందస్తావాదులను తరిమి అక్కడి ప్రశాంతతను, భిక్షువులనురక్షించాల నినేదునిరసనకార్యక్రమం నిర్వహించడం జరిగింది ఉన్నారు.భవిష్యత్తులో కేంద్రరాష్ట్ర పభుత్వాలు స్పందించక పోతే బౌద్ధ క్షేత్రాలను పరిరక్షించకుంటే బౌదులపై దాడులు, అంబేద్కర్ స్తులపై దాడులు నియంత్రించకుంటే జాతీయస్థాయిలో దళిత సంఘాల ఐక్యం చేసి ఆల్




ఇండియా సమతా సైనిక్ దళ్ ద్వారా పెద్ద ఎత్తున సామాజిక ఉద్యమానికి ప్రణాళిక సంసిద్ధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో . జిల్లా నాయకులు ధర్మాపురం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి . ప్రసాద్.తదితరులు పాల్గొన్నారు.

# నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు

**గైర్హాజరు కార్మికులు సక్రమంగా విధులకు హాజరు కావాలి**

**కేకే 5 గని ఇంచార్జ్ మేనేజర్ రమేష్**

మందమర్రి మార్చి 10: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి గైర్హాజరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావాలని, నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని ఏరియాలోని కేకే 5 గని ఇంచార్జ్ మేనేజర్ రమేష్ సూచించారు. సోమవారం ఏరియాలోని కేకే 5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయన్నారు. కార్మికులు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడంతో సమస్య పరిష్కారానికి మార్గం దొరుకుతుందని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుండి గైర్హాజరుకు సంబంధించి ఉత్తర్వులు వచ్చాయన్నారు. దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మాస్టర్లు, ఉపరితల కార్మికులు 20 మాస్టర్లు చేయాల్సి ఉంటుందని వివరించారు. గైర్హాజరు కార్మికులకు ప్రతినెలా కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. తరచూ విధులకు గైర్హాజరయ్యి, తగినన్ని మాస్టర్లు లేక, డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరించారు. దీనితో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని, దీన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు



మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తే కొద్ది రోజులు సర్ఫేస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పని లేకుండా విధులకు గైర్హాజరవుతూ, అటు వారి కుటుంబాలకు, ఇటు సింగరేణికి భారం కావద్దని కోరారు. గైర్హాజరు కార్మికులు విధులకు హాజరయ్యేందుకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, వారిలో మార్పు వచ్చి, విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని సంక్షేమ అధికారిని ఆకుల రవళి, కార్యాలయ సూపరింటెండెంట్ బుచ్చయ్య లు పాల్గొన్నారు.

# టీడీఎస్ఎఫ్, టివియూవి ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 10.... తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక, తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా ఓయూ లో ఘన నివాళి అర్పించడం జరిగింది. టి వి యు వి చైర్మన్ కంచర్ల బద్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు నాయకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా భారతదేశంలో బ్రాహ్మణ అగ్రవర్ణాలు అనగారిన కులాలకు వర్గాల ప్రజలకు విద్యను నిరాకరించినా, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు దళిత పీడిత కులాలకు ముఖ్యంగా మహిళలకు విద్యా లయాలను తెరిచి దళితవాడలో మహిళలకు విద్యను అందించారు అన్నారు. వారి జీవితాంతం దేశంలో నెలకొని ఉన్న మూఢనమ్మకాలకు, సతీసహగమనం, అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారనారు. వితంతు వివాహాలు జరిపించి అగ్రకుల మహిళలకు సైతం అండగా నిలిచారని పేర్కొన్నారు. టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి గురువులైన సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు ఇప్పటికైనా భారతరత్న ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హంస నాయకులు నామ సైదులు , ఓయు జెఎసి నాయకులు ఉదయ్, రంజిత్



పుట్ట, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, ప్రసాద్ అన్న, మోహన్ బైరాగి, యాదగిరి, డిబిఎస్ఎ కాసర్ల మధు, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక నాయకులు మరియు వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.

# యంగంపల్లికి విచ్చేయనున్న శ్రీశ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి

**- ఆలయ ట్రస్ట్ చైర్మన్ లంకల శ్రీనివాస్ రెడ్డి**

కల్వకుర్తి మార్చ్ వార్త మిర్రర్ ప్రతినిధి:- ఈ నెల 12 వ తేదీ బుధవారం కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామంలో నిర్వహించనున్న పలు మండల పూజోత్సవాలకు అధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ శ్రీదండి శ్రీమన్నారయణ చిన్నజీయర్ స్వామీ విచ్చేయనున్నట్లు శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ట్రస్టు చైర్మన్ లంకాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. యంగంపల్లి గ్రామంలో సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగరంగ వైభవంగా శ్రీ సీతారామంజనేయస్వామి,శ్రీ లక్ష్మీనృసింహా స్వామిల మండల పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 6 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం వరకు పూజ కార్యక్రమాలు కొనసాగనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉదయం 6 గం॥లకు గణపతి పూజ పుణ్యావాహనము,ఉదయం 7 గం?లకు శ్రీ సీతారామంజనేయస్వామి ములవిరాట్లకు అభిషేకం,ఉద యం 8 గం॥లకు గణపతి నవగ్రహామన్యసూక్తి హెరీమములు నిర్వ హించబడును.ఉదయం 11:15 ని”కు శ్రీశ్రీశ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారయణ చిన్నజీయర్ స్వామీ ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామచంద స్వామి,శ్రీ లక్ష్మి నరసింహ్మాస్వామి మండల అభిషేకముల తో పాటు భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు స్వామీజీ చెప్పడం జరుగుతోందన్నారు. ఈ పూజ కార్యక్రమాలు గ్రామ పురోహితుడు శ్రీ చిలివెల్లి చంద్రశేఖర శర్మ పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టు లంకాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున కల్వకుర్తి నియోజకవర్గం తో పాటు పలు గామాల ప్రజలు, భక్తులు, శ్రీ సీతారామంజనేయస్వామి భక్తులు అందరు హాజరై, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి కృపకు పాత్రులు కాగారు. ఆలయ కవిటీ సభ్యుల,భక్తుల, గ్రామస్తుల,దాతల ఈ పూజోత్సవాలలో పాల్గొనాలని లంకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.





# మోత్కూర్ మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

వార్త మిర్రర్ మోత్కూర్ మార్చ్ 10

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ఒక్కరూ కృషి చేయాలని బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే 128 వ, వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ తన చిన్నతనం నుంచే మహిళలు వివక్ష గురి కాకుండా అక్షరాస్యత వైపు మళ్లించాలని ఉద్దేశంతో 1848జనవరి 1న పూణేలో ఓ పాఠశాల నెలకొల్పి ఎంతోమంది మహిళలను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కుతుందని అన్నారు. ఆమె వర్ధంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి , స్థానిక నాయకులు వారాల యాదగిరి, అమరేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు

**సావిత్రి బాయ్ పూలే మహిళలు అన్ని రంగాలలో రాణించాలి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు**

దేవరకొండ మార్చి 10 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ రేకుల రాజారావు పాల్గొని.ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్బంగా బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే జీవితం నేటి సమాజం లో ఉన్నటువంటి యావత్ మహిళా సమాజానికి ఆదర్శం అనిమహిళలు సమాజం లో అన్ని రంగాలలో ముందుండి సమాజానికిధిక్సూచి గా ఉంటూ అన్ని రంగాలలో రానిస్తూ నవ సమాజ నిర్మాణం కోసం తోడ్పడుతూ సేవ చేస్తూ అగ్రగామి గా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాల మహానాడు డివిజన అధ్యక్షులు ఏకుల సురేష్, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మెడ సైదులు, మాల మహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్ ,వెంకటయ్య బయ్య శ్రీను, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం కేసులో నేరస్తునికి జైలు శిక్ష

మందమర్రి మార్చి 10: వార్త మిర్రర్ ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణానికి కారణమైన నిందితునికి జైలు శిక్ష విధించడం జరిగిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 05, 2016లో మంచిర్యాల నుండి మందమర్రి వైపునకు ద్విచక్ర వాహనంపై వస్తున్న పోలీస్ కానిస్టేబుల్ జక్కని శ్రీధర్ ను మందమర్రి నుండి మంచిర్యాల వైపుకు వెళుతున్నటువంటి లారీ (నెంబర్ ఏపి 20టిఏ 9549)అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొనడంతో బైక్ పై ఉన్నటువంటి శ్రీధర్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. మృతుని తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ తుకారాం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, 15 మంది సాక్ష్యులను విచారించి, నిందితుడిపై చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈకేసులో మంచిర్యాల మొదటి అదనపు జ్యుడీషియల్ జడ్జి సాక్ష్యుల వాదనలు విన్న అనంతరం సోమవారం నిందుతుడైన శేరి సుధాకర్ రెడ్డికి 18 నెలల జైలు శిక్షతో పాటు 8వేల రూపాయల జరిమానా విధిస్తూ, తీర్పు వెల్లడించారు. నిందితుడిపై వచ్చిన ఆరోపణలను న్యాయస్థానంలో రుజువు చేయుటకు సాక్ష్యులను ప్రవేశపెట్టి, వాదనలు వినిపించి, నేరాన్ని రుజువు చేసి, నిందితునికి శిక్ష పడేలా చేసిన కోర్టు డ్యూటీ అధికారులు మధుసూదన్, సురేందర్ తో పాటు లైజనింగ్ అధికారైనటువంటి వెంకటేశ్వర్లు లను మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ అభినందించారు.



## ప్రణయ్ హత్యతో 10కుటుంబాలు నష్టపోయాయి

**పరువు హత్యలు ఇప్పటికైనా ఆపాలి**

**తండ్రి బాలస్వామి**

మిర్యాలగూడ, మార్చి 10:-( వార్త మిర్రర్)రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సూచించిన ప్రణయ్ హత్య తుది తీర్పు విషయంలో ప్రణయ్ తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తూ కులాంతర వివాహం చేసుకున్నందుకు తన కుమారుడు ప్రణయ్ ను పట్టపగలు హత్య చేసి పది కుటుంబాలను ఆగం చేశారని ఎవరు బాగు పడలేదని ప్రణయ్ తండ్రి పెరుమాళ్ల బాలస్వామీ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ రెండో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు, ఎస్సి, ఎస్టీ అట్రోసిటీ కోర్టు సోమవారం ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించి ప్రణయ్ సమాధి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులు పూలు సమర్పించి నివాళులర్పించి విలేఖరులతో మాట్లాడుతూ తాను కొడుకు, మనవడు తండ్రిని, తల్లి కొడుకును కోల్పోయారని చాలా నష్టపోయామని బాధ తీర్చ లేనిదని ఆయన అన్నారు. ఇలాంటి పరువు హత్యలు పునరావృత్తం కాకూడదని న్యాయమూర్తిఇచ్చిన తీర్పు, పోలీసు అధికారుల సహకారం సంపూర్ణంగా ఉందని న్యాయ వ్యవస్థపై గట్టి నమ్మకం కలిగించిందని ఆయన అన్నారు. ప్రణయ్ పరువు హత్య అనంతరం రాష్ట్రంలో ఇలాంటి హత్యలు ప్రారంభమయ్యాయని వీటికి అంతం పాలకాలనీ కోరారు. సమావేశంలో ప్రణయ్ తల్లి ప్రేమలత, తమ్ముడు అజయ్ ఉన్నారు.